19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 08 జూన్ 2025
పేజీలు : 8

## జిల్లా ప్రశాంత వాతావరణంలో బక్రీద్

- ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 7 :** జిల్లాలో ఈద్గాలు, మసీదుల వద్ద బక్రీద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల ,మెట్ పల్లిలో గల పలు ఈద్గాల వద్ద జరిగిన ప్రార్థనలు ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈద్గా, మసీదుల వద్ద ప్రార్థనలకు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముస్లింల త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకుంటున్న ముస్లింలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ వెంట డిఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐలు వేణుగోపాల్, సురేష్, అనిల్ కుమార్, ఎస్ఐలు ఉన్నారు.

## తెలంగాణకు చెందిన మావోయిస్టు పార్టీ సభ్యుడు భాస్కర్ మృతి

- వరుస ఎదురుదెబ్బలతో మావోయిస్టు పార్టీ కుప్పకూలుతోంది
- ఒక్కొక్కరుగా కీలక నేతలు నేలకొరుగుతున్నారు

**చురకలు ప్రత్యేక ప్రతినిధి,హైదరాబాద్, జూన్, 07 :** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. శుక్రవారం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కు అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు.నేషనల్ పార్కు అభయారణ్యంలో వరుస ఘటనలు!!ఆదిలాబాద్‌జిల్లా బోథ్ మండలం పొచ్చర్లకు చెందిన అడెల్లు అలియాస్ భాస్కర్ 1995లో సాయుధ పోరాటం వైపు అడుగులు వేశాడు. జిల్లాలోని రామకృష్ణాపూర్‌లో ఆర్ఎంపీ వైద్యుడిగా ఉన్నప్పుడే పీపుల్స్ వార్ పార్టీతో సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ఉత్తర తెలంగాణలోని పలుప్రాంతాల్లో ఆ పార్టీలో పనిచేశాడు. అనంతరం మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాడు. భాస్కర్‌పై 30కి పైగా కేసులు ఉన్నాయి. రూ.25 లక్షల రివార్డు ఉంది.గురువారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్కు అభయారణ్యంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతిచెందిన విషయం విదితమే. ఒకరోజు వ్యవధిలోనే అదే అభయారణ్యంలో శుక్రవారం జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ మావోయిస్టు పార్టీ సభ్యుడు(టీఎస్‌సీఎం), కుమురం భీం జిల్లా కార్యదర్శి మైలారపు ఆడేల్లు ఎలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఘటనా స్థలం నుంచి ఆయన మృతదేహంతోపాటు ఏకే-47 రైఫిల్, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ప్రాంతంలో అడపాదడపా కాల్పులు కొనసాగుతున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. భాస్కర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉంది.



**ఇద్దరినీ పట్టుకొని చంపారా?**

సుధాకర్, భాస్కర్‌లు వరుస ఎన్‌కౌంటర్లలో మరణించడం గమనార్హం. ఈ ఎన్‌కౌంటర్లలో ఇతర మావోయిస్టులు ఎవరూ మరణించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరికి రక్షణ వలయం ఉంటుంది. కేవలం ఈ ఇద్దరే చనిపోవడంపై పలువురు పట్టుకొని హత్య చేశారని ఆరోపిస్తున్నారు. మీడియాలో వచ్చిన అడెల్లు ఫొటోలను చూసి తమ తమ్ముడేనని నిర్ధారించుకున్నామని అడెల్లు సోదరుడు సీతారం తెలిపారు. ప్రభుత్వం మృతదేహాన్ని పంపిస్తే అంత్యక్రియలు చేసి, రుణం తీర్చుకుంటామన్నారు.

**40 ఏళ్ల కిందట అడవిబాట....**

40 ఏళ్ల కిందట అడవిబాట పట్టిన మైలారపు భాస్కర్(56) జీవితం అడవిలోనే ముగిసిపోయింది. మైలారపు ఆడెల్లుది ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చర స్వస్థలం. బోథ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివిన ఆడెళ్లు...1989లో నిర్మల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో చేరాడు. ఆ సమయంలో భూపోరాటాలు ఉధృతంగా సాగేవి. అభ్యుదయ భావాలు కలిగిన ఆయన రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో చేరాడు. దానికి అధ్యక్షుడిగా పనిచేశాడు. ఆ తర్వాత ఉద్యమం వైపు మళ్లి 1995లో నక్సల్స్‌లో చేరాడు. తొలుత క్రాంతి పేరుతో కొరియర్‌గా పని చేశారు.1994లో మందమర్రి మండలం మామిడిగట్టు ప్రాంతంలో పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. రెండేళ్లపాటు జైలు జీవితం గడిపారు. విడుదలైన తర్వాత మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లారు.2003లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి లలితక్క ఎన్‌కౌంటర్ తర్వాత పోలీసుల నిర్బంధం పెరగడంతో అప్పట్లో ఉత్తర తెలంగాణలోకి కీలక నేతలందరినీ మావోయిస్టు పార్టీ మహారాష్ట్రకు పంపించింది. వారిలో భాస్కర్ ఒకరు. తరువాత పార్టీలో క్రమక్రమంగా క్రియాశీలక సభ్యుడిగా ఎదిగారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అడవిపై, రాజకీయాలపై సంపూర్ణ అవగాహన ఉండటంతో ఆయన్ను పార్టీ కుమురం భీం, మంచిర్యాల ఏరియా కమిటీ కార్యదర్శిగా నియమించింది. కొత్త వారి నియామక బాధ్యతలను అప్పగించింది. మొదట బోథ్ దళ సభ్యుడిగా, ఆ తర్వాత ఇంద్రవెల్లి దళ డిప్యూటీ కమాండర్‌గా పనిచేసి, దండకారణ్యంలోకి వెళ్లిపోయాడు.ఉద్యమంలో ఉన్నప్పుడే నిర్మల్ జిల్లా కడెం మండలం లక్ష్మీపూర్‌కు చెందిన కంతి లింగవ్వ అలియాస్ అనితక్కతో వివాహమైంది. ఆమె రెండేళ్ల కిందట మహారాష్ట్రలోని గడ్చిరోలి ఎన్‌కౌంటర్లో మరణించారు. లక్ష్మీపూర్‌లో ఆమె అంత్యక్రియలు జరగగా భాస్కర్ హాజరుకాలేదు. అంతకు ముందు కొన్నేళ్ల క్రితం ఆయన తండ్రి పోతన్న, తల్లి పోసాని మరణించినప్పుడూ రాలేదు.

**ఒక్కొక్కరుగా కీలక నేతలు నేలకొరుగుతున్నారు....**

2లో

## ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కించపరిచింది

- ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి వారిని నిండా ముంచింది
- వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలు చెల్లించాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 7 :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కించపరిచిందని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. శనివారం జగిత్యాలలో ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించిందన్నారు. ఉద్యోగుల కు పెండింగ్ లో ఉన్న డీఏలు విడుదల చేస్తామని చెప్పి కేవలం ఒక్క డీఏ విదిల్చారని.. ప్రభుత్వం తీరుపై ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, బాధపడుతున్నారన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని, పెండింగ్ డీఏలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలున్నారు.

### నియోజక వర్గాన్ని

## అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతా

- మంథని నియోజకవర్గంలో అభివృద్ధికి 4.12 కోట్ల నిధులు
- మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జూన్ 7 :** మంథని నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు 4.12 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఐదు మండలాలో 16 అంగన్వాడీ కేంద్రాలకు మరియు నూతన 11 గ్రామపంచాయతీలకు ఈ నిధులను కేటాయించడం జరిగిందని మంత్రి శ్రీధర్ రావు తెలిపారు. ఇందులో కాటారం మండలం మద్దులపల్లి ధర్మసాగర్ నూతన గ్రామపంచాయతీలకు 20 లక్షలు, కాటారం మండలంలో రేగుల గూడెం కోడిపిల్లవంచ ఇబ్రహీంపట్నం జాదురావుపేట గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలకు 12 లక్షల చొప్పున నిధులు విడుదల చేయడం జరిగింది. మా ముత్తారం మండలంలో బోర్లగూడెం మాదారం ములుగుపల్లి పెద్ద తుండ్లలోనూతన గ్రామపంచాయతీలకు 20లక్షల రూపాయల చొప్పున మంజూరయ్యాయాన్ని పేర్కొన్నారు.మహా ముత్తారంమండలంలో గండి కామారం వజీనపల్లి బోర్ల గూడెంలలో అంగన్వాడి సెంటర్లు 12 లక్షల రూపాయల చొప్పున మంజూరయ్యాయి.మహాదేవపూర్ మండలంలో పలుగుల మద్దులపల్లి అంబటిపల్లి బెంగుళూరులలో ఒక్కో అంగన్వాడి సెంటర్‌కు 12లక్షలు మంజూరయ్యాయి.మండలంలో కొయ్యూరు మల్లంపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీలకు 20 లక్షల చొప్పున మంజూరి అయ్యాయి. మల్హర్ మండలంలో మల్లంపల్లి మల్లం పల్లి పల్లెంకుంట పెద్దతుండ్లలో మూడు అంగన్వాడి సెంటర్లకు 12 లక్షల చొప్పున నిధులు విడుదలయ్యాయి. వలిమేల మండలంలోని లెక్కలగడ్డకు 20 లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిర్మాణాలకు తెలిపారు.

## బేతిగల్‌లో హుజురాబాద్ డివిజనల్ స్థాయి టోర్నమెంట్




**చురకలు విలేఖరి వీణవంక జూన్ 07 :** వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో శనివారం హుజురాబాద్ డివిజనల్ స్థాయి టోర్నమెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మసాడి చొక్కరావు స్పాన్సర్ గా పోటీలు ప్రారంభించడం జరిగింది.కాగ శనివారం కొరపల్లి, గంగారం సైదాబాద్, బేతిగల్ టీం లు అడగా నాలుగు రోజుల్లో వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల టీమ్ లు పాల్గొంటాయి.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాసాడి చొక్కా రావు గారు మాట్లాడుతూ యువకులు మానసికంగా మరియు శారీరకంగా అన్ని అంశాల్లో బాగుండాలని, యువతకు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి అలవాట్లు చేసుకోవాలని క్రికెట్ ఆడటం మానసిక ఉల్లాసాన్ని మరియు శారీరక వ్యాయామాన్ని కలగజేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.వారికి క్రీడాకారులందరూ మనస్పూర్తిగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సిరువేరి రంజిత్ ప్రజాపాతి,ఇజ్జిగిరి వెంకటేష్,మడ్డీ అనిల్, మడ్డీ రాకేష్, గౌతం, పోతుల రమేష్, మోరే అరుణ్, శ్రీనివాస్, సంపత్, ఉన్నారు.

## రేపు కమాన్‌పూర్‌లో భూభారతి సభ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 7 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో సోమవారం, మంగళవారం భూభారతి సదస్సును నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 9 మరియు 10వ తేదీన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో భూభారతి గ్రామసభ 9 గంటల 30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున కమాన్ పూర్ రెవెన్యూ పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెంచికలపేటలో గుర్తుతెలియని వ్యక్తులచే ఫ్లెక్సీ చింపివేత






**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 7 :** కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరువురాళ్ల శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ని గుర్తు తెలియని వ్యక్తులు చింపి వేసినట్లు శేఖర్ తెలిపారు. కాగా తమ పార్టీకి చెందిన కొందరు వ్యక్తుల ప్రోత్బలం చే ఈ ఫ్లెక్సీని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చిపివేసినట్లు తెలిసిందని పేర్కొన్నారు. ఈ విషయంపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో పాటు శీను బాబులకు సమాచారం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఫ్లెక్సీ చింపివేతపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కొందరు తనపై గిట్టని వారే ఈ ఈ పనికి పూనుకున్నారని త్వరలోనే వారి పేర్లు బయట పెట్టడం జరుగుతుందని శేఖర్ తెలిపారు.

# సింగరేణి డిస్పెన్సరీలో మందుల కొరత లేకుండా చూడాలి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 7 :** సింగరేణి సంస్థ ఆర్ జి 3 డిస్పెన్సరీ లో మందులు కొడతా లేకుండా చూడాలని ఏఐటియుసి నాయకులు ఏసిఎంఓకు వినతిపత్రం సమర్పించారు.ఏసిఎంకు మందుల కొరత ఇతర సమస్యలపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రటరీ ఆధ్వర్యంలో మెమొరండం శనివారం ఇవ్వడం జరిగినది. సింగరేణి ఆసుపత్రికి చాలా దూరం నుండి మందుల కొరకు వస్తే ఆయా సింగరేణి రిటైర్డ్ కార్మికులకు నిరాశే మిగులుతోందని ఆరోపించారు. కొత్తగూడెం ప్రధాని ఆసుపత్రి తో పాటు గోదావరిఖని భూపాలపల్లి రామకృష్ణా పూర్ మందమరి మణుగూరు ఇల్లందు ఏరియాలో ఖాళీగా ఉన్న ఈ ఎన్ టి సర్జన్ మరియు జనరల్ సర్జన్ రేడియా లార్జెస్ట్ 175 టెక్నికల్ స్టాప్ అస్తమాలజీ ఎక్రే పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇవి వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ జి త్రీ డిస్పెన్సరీలో మహిళా డాక్టర్ను వెంటనే నియమించాలని కోరారు.గతంలో నెలరోజులకు సరిపడా మందులు ఇచ్చేవారు కానీ ప్రస్తుతం కేవలం వారం లేదా 10 రోజులకి సరిపడే మందులు ఇస్తున్నారని వెంటనే ప్రతి రోగికి నెల రోజులపాటు సరిపడ మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫిట్ కార్యదర్శిలు ఈ గంగాధర్ కె వెంకటస్వామి గంధం శ్రీనివాస్ ఎన్ రమేష్ కే సంపత్ కే శ్రీనివాస్ బ్రాంచ్ సభ్యులు కిరణ్ రాజేందర్ కొమురయ్య సేఫ్టీ కమిటీ సభ్యులు భూపాల్ రెడ్డి నరేష్ పరశురాములు లక్ష్మణ్ డెల్గేట్స్ చిట్టిబాబు బోడ రవి రూప్సింగ్ ధనరాజ్ మొదలగుడెలిగేట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణకు చెందిన మావోయిస్టు పార్టీ సభ్యుడు భాస్కర్ మృతి

**మొదటి పేజీ తరువాయి...**వరుస ఘటనలు చూస్తుంటే... తెలుగు నేతలే టార్గెట్‌గా స్పెషల్ ఆపరేషన్లు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి టైగర్ రిజర్వ్ నేషనల్ పార్కులో గురు, శుక్రవారాల్లో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు అగ్రనేతలు మృతి చెందారు. గురువారం కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం, శుక్రవారం తెలంగాణ కమిటీ సభ్యుడు మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ చనిపోయారు. కాగా, ఆయన తెలంగాణ కమిటీతోపాటు స్పెషల్ జోనల్ కమిటీలోనూ సభ్యుడిగా కొనసాగుతున్నారు. భాస్కర్‌పై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి రూ.25 లక్షలు, తెలంగాణ నుంచి రూ.20 లక్షల రివార్డు ఉండగా, ఆయన మృతదేహం వద్ద ఏకే 47 తుపాకీ లభించింది.

**మూడో అంచెపై వల....**

మావోయిస్టులను దెబ్బ తీసేందుకు పోలీసులు, భద్రతా దళాలు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలను అమలుచేస్తున్నా యి. అగ్ర నేతలకు మూడంచెల భద్రత ఉంటుంది. ఇందులో తొలి అంచెలో అగ్రనేతతో పాటు అతని సపోర్టింగ్ స్టాఫ్, రెండు, మూడో అంచెలో ఇతర మావోలు ఉంటారు. వీరిలో ఎక్కువమంది బస్తర్ వాసులే ఉంటున్నారు. అగ్రనేతలే టార్గెట్‌గా దాడులు జరిగినప్పుడు ఎక్కువగా చనిపోయే వారిలో వీరే ఉంటున్నారు. ఇదే విషయాన్ని హైలెట్ చేస్తూ 'తెలుగు నేతలను కాపాడేందుకు మీరు ఎందుకు చనిపోవాలి'అంటూ ప్రచార కార్యక్రమాన్ని వ్యూహాత్మకంగా నిర్వహిస్తూ వస్తున్నారు.ఇది సత్ఫలితాలను ఇస్తోందని పోలీసులే బాహాటంగా ఒప్పుకుంటున్నారు. దీనికి తగ్గట్టే ఆ పార్టీ చీఫ్ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు ముందు ఆయన రక్షణ టీమ్‌లో ముగ్గురు మావోలు లొంగిపోవడం తీవ్రనష్టానికి దారి తీసింది. అంతకు ముందు దండ కారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ భాను విష యంలో ప్రస్తుతం సుధా కర్, మైలారపు ఆడెల్లు విష యంలోనూ 'కోవర్ట్' తర హా ఆపరేషన్ జరిగిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇదే పరంపరలో నేటి తరం అగ్రనేత, బస్తర్ మూలవాసి, మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టుగా ఉన్న మడావి హిడ్మా లేటెస్ట్ ఫొటోను సైతం భద్రతా దళాలు సంపాదించాయి.

**హిట్‌లిస్ట్‌లో తెలుగు నేతలు....**

తెలంగాణ నుంచి మల్లోజుల వేణుగోపాల్, తిప్పర్తి తిరుపతి. పాక హనుమంతు , కడారి సత్యనారాయణరెడ్డి, తక్కెళ్లపల్లి వాసుదేవరావు,చంద్రన్న,బండి ప్రకాశ్, రామన్న,పాపారావు,కంకణాల రాజిరెడ్డిలు మావోయిస్టు పార్టీలో అగ్రనేతలుగా కొనసాగుతున్నారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి దామోదర్‌తో పాటు కొయ్యాడ సాంబయ్య, వెంకటేశ్ కూడా కీలక నేతలుగా ఉన్నారు. వీరి కదలికపై కన్నేసిన భద్రతా దళాలు అనుకూల సమయం చూసి దాడి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంద్రావతి నదీతీరంలో రెండో రోజైన శుక్రవారం కూడా మావోలు –పోలీసుల బలగాల నడుమ కాల్పులు కొనసాగాయని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ చెప్పారు.

**ఏడుగురి లొంగుబాటు....**

ఛత్తీసగఢ్‌లోని దంతెవాడలో శుక్రవారం ఏడుగురు మావోయిస్టులు లొంగిపోయారు. ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వీరు లొంగిపోయినట్లు దంతెవాడ ఏఎస్పీ స్మితిక్ రాజనాల తెలిపారు.

# బక్రీద్ పర్వదినాన ఎల్లారెడ్డి పేటలో ఉద్రిక్తత

**-గోవధ చేశారని బీజేపీ,హిందూ ఉత్సవ సమితి నేతల ఆందోళన**
**-అడ్డుకున్న పోలీసులు**
**-గోవధ చేస్తే కేసులు పెడతామన్న పోలీసులు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 07 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి మణికంఠ గార్డెన్ సమీపంలో బక్రీద్ పండుగనాడు గోమాతను వధించారని తెలుసుకున్న బీజేపీ నాయకులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు సంఘటన స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.సమాచారం అందుకున్న ఎల్లారెడ్డి పేట పోలీసులు బీజేపీ నాయకులు సందుపట్ల లక్ష్మారెడ్డి,మారవేణి రంజిత్ ను అడ్డుకోవడంతో పోలీసులకు,బీజేపీ నాయకులకు వాగ్వాదం చోటుచేసుకుంది.హిందువులు పూజించే గోమాతను వధించారని బిజెపి నాయకులు ఆరోపించగా బంధించిన పశువు గోవా,ఎద్దునా అనేది నిర్ధారించడానికి వెటర్నరీ డాక్టర్ తో పరీక్షలు జరిపిస్తామని పోలీసులు చెప్పినా తాము సంఘటనా స్థలానికి వెళ్లి తామే చూస్తామని పోలీసులతో వాదనకు దిగడంతో బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోని తీసుకున్నారు.ఈ సంఘటనతో ఎల్లారెడ్డి పేటలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తింది. ఎల్లారెడ్డిపేట లో నెలకొన్న పరిస్థితి పై సమాచారం అందుకున్న సిరిసిల్ల డి ఎస్ పి చంద్రశేఖర్ రెడ్డి ఎల్లారెడ్డి పేటకు చేరుకొని బీజేపీ ,విశ్వహిందూ పరిషత్ నాయకులతో చర్చలు జరిపి శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

**ఎల్లారెడ్డిపేట బస్టాండ్ ప్రాంతంలో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత**

**ఘటన చోటుకు పోలీసుల రంగ ప్రవేశం**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాలు వెనకాలో చింత చెట్ల మధ్య ఆవును కోశారని సమాచారం తెలుసుకున్న బిజెపి నాయకులు అక్కడికి చేరుకొని నిలదీశారు. కాగా కోసింది ఆవు కాదు ఎద్దు అని అక్కడివారు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు.. వెంటనే బిజెపి నాయకులు సంబంధిత వెటర్నరీ అధికారికి ఫోన్ చేసి అడగగా మాకు ఎలాంటి సమాచారం లేదని బదులిచ్చారని మాజీ బిజెపి మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పంట రక్షణ కోసం పారకాలు...!

**-రోహిణి కార్తెలో విత్తనాలు వేసిన రైతులకు తిప్పలు**
**-మృగశిర కార్తిపైనే రైతుల ఆశలు...!**
**భూమి ఆరు సెంటీమీటర్లు తడవంది విత్తనాలు పెట్టొద్దు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (07) :** రోహిణి కార్తెలో కురిసిన అడపదడప వర్షాలకు రైతులు ముదస్తు సిద్ధమై విత్తనాలు వేసుకున్నారు.గత వారం క్రితం నుండి వర్షాలు కురువక పోవడంతో పంటల రక్షణల కోసం మెటర్ల ధ్వార పారకాలను మొదలు పెట్టారు.విత్తనాలు విత్తి రోజులు గడుస్తున్న వర్షాలు, లేకపోవటంతో ఆంధోళనకు లోనైన రైతులు పంటరక్షణ కోసం పయత్నలు చేస్తున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ, యామపూర్,ఫకీర్ కోండపుర్, వేముల కుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి. కోమటికోండపుర్, కేశాపూర్, కోజన్ కోత్తురు, ఇబ్రహింపట్నం, వర్షకోండ, డబ్బ, ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, ఎర్రపుర్ గ్రామలలో రైతులు అదికంగా మెక్కజొన్న,పసుపు, సోయాభిన్, కంది, పెసర, వరి,మీనము తదితర పంటలను సాగుచేస్తారు.ఖరిఫ్ సిజన్ కోసం రైతులు వ్యవసాయ కోసం సిద్ధం కాగ ముదస్తుగానే రోహిణి కార్తె ప్రవేశం తోనే తొలకరి వర్షం ఓ మెతజులో కురియటం తో మండలం లో కోంత మంది రైతులు అయాపంటల విత్తనాలు వేశారు. వరుణుడు మెకం చాటు వేయటంతో విత్తనాలు మెలకైతుతాయె లేద అనే అందోళన మెలకైతిన మెలకలు వాడీపోతయనే అవేధన చెందారు. నీటివసతి ఉన్న రైతులు పంటకు నీరు అందిచగా నీటి వసతి లేనీ రైతులు వరుపైన భారం వేసి మేగాళవైపు చుస్తున్నారు.మృగశిర కార్తి పైన ఆశలు పెట్టుకున్నారు.ఇప్పటికీ విత్తనాలు వేయని రైతులు నేల 6 సెంటిమిటర్ల లోతు తడిచేవరకు విత్తనాలు విత్తరాదు.అలాగే ప్రస్తుతం వర్ష సూచన 5-6 రోజుల వరకు లేనందున వర్షాధారంగా సాగు చేసే రైతులు మరో వారం వరకు వితూకోకూడదని ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకురాజ్ కుమార్ పెర్కోన్నారు.



# కులమతాలకు అతీతంగా రక్తదానం

**-త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ రోజున అత్యవసర సమయంలో రక్తదానాం చేసి ప్రాణధాతగా నిలిచిన అసిఫ్ ఖాజా**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి జూన్ 07:** కోరుట్ల పట్టణంలోని శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్ (డా. ప్రభాకర్ హాస్పిటల్) లో చికిత్స పొందుతున్న అంజమ్మ (నాగులపెట్ గ్రామం) అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ బిట్లుగు కార్తికిని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని ఎస్ ఆర్ ఎస్ పి క్యాంప్ లో ఉంటున్న లిఅసిఫ్ ఖాజా ని సంప్రదించగా అసిఫ్ ఖాజా వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అసిఫ్ గారు బక్రీద్ పండగ రోజున తనకు ఈ అవకాశం రావడం సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపాడుఅత్యవసర సమయంలో రక్తదానంచేసి ప్రాణధాతగా నిలిచిన అసిఫ్ ఖాజాని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్,వంశీ యువజన సంఘాల సభ్యులు,పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# త్యాగానికి గుర్తు బక్రీద్ పండుగ



**చురుకలు ప్రతినిధి, మెట్ పల్లి , జూన్ 07 :** త్యాగానికి గుర్తు బక్రీద్ పండుగ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈరోజు కోరుట్ల నియోజక వర్గము మెట్టుపల్లి పట్టణంలోని ఈద్గా లో మరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తోకలిసిముస్లిం సోదరులుకు శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణంలోని పలువురు ముస్లిం ప్రముఖుల ఇళ్లలో సోహెల్,తలహా,అసిం కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ మొహమ్మద్‌లను కలిసి కృష్ణారావు శుభాకాంక్షలు తెలియజేశారు పట్టణా నికి చెందిన ముస్లిం ప్రముఖులతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్రెడ్డి తదితరులు ఉన్నారు.



# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**-ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు**
**శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు**



**చరకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 7 :** జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని మండలాల్లో, గ్రామాల్లో శనివారం బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఈద్గా, ఖిలా ఈద్గా,జమా మసీదుల్లో శనివారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈద్గాలో ముఫ్తీ నౌషద్ అలీ ఖాస్మీ, ఖిలా ఈద్గాలో మౌలానా సయ్యద్ అబ్రర్ షరీఫ్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఖురాన్ పఠించి, బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు.ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరినొకరు అలాయి బలాయి చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పిచైర్పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, పలువురు నాయకులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈద్ అల్-అధా శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ అశోక్ కుమార్

**-జిల్లా ప్రశాంత వాతావరణంలో బక్రీద్**
**-ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**





**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 07 :** జిల్లాలో ఈద్గాలు, మసీదుల వద్ద బక్రీద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా కేంద్రం తో పాటు కోరుట్ల ,మెట్ పల్లి లో గల పలు ఈద్గా ల వద్ద జరుగుతున్న ప్రార్థనలు ఎస్పి స్వయంగా పరిశీలించారు. ఈద్గా, మసీదుల వద్ద ప్రార్థనలకు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముస్లింల త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకుంటున్న ముస్లింల కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ వెంట డిఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐ లు ఎస్ ఐ కిరణ్ కుమార్ వేణుగోపాల్, సురేష్, అనిల్ కుమార్, మరియు ఎస్.ఐలు ఉన్నారు.

## ఎన్ఎంఎం ఎస్టీ స్కాలర్షిప్‌కు ఎన్నికైన మోడల్ స్కూల్ విద్యార్థి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (07) :** 2024-2025 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఎన్ ఎంఎం ఎస్టీ పరీక్షలో జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తెలంగాణ మోడల్ స్కూల్ వేములకుర్తి గ్రామానికి చెందిన విద్యార్థి రాచకొండ హర్షవర్ధన్ ఎన్నికయ్యాడు. అందుకోసం ఎన్నికైనందుకు తొమ్మిదవ తరగతి నుండి 12వ తరగతి వరకు సంవత్సరానికి 12000 చొప్పున స్కాలర్షిప్ ను అందుకోనున్నాడు, మండలం నుండి కేవలం ఒకే విద్యార్థి ఎన్నిక కావడం పట్ల ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్ , అధ్యాపక బృందం నరేష్, స్వర్ణలత ,మహేష్, ఉజ్వల, శ్రీనివాస్ రాజేంధర్ లు అభినందించారు.

## వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 7 :** అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు శనివారం జెఎసి జగిత్యాల ఆధ్వర్యంలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఈద్గా రహ్మతపుర జగిత్యాల వద్ద ముస్లిం సోదరులు నల్ల రిబ్బనులు ధరించి కొత్త వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మీర్ ఖాజీం అలీ, ముఫ్తీ నౌషాద్ అలీ ఖాస్మిలు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి పౌరుడు రాజ్యాంగం ద్వారా వచ్చిన మన హక్కులను కాపాడుకుంటూ రాజ్యాంగాన్ని కాపాడుకావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ చట్టాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా నిరసనలను ఉధృతం చేస్తామని తెలిపారు.

# నాటి ఆరోపణలకు...నేటి కోర్టుతీర్పే సాక్ష్యం..

**-నాపై మోపిన ఆరోపణలు అవాస్తవం**
**-మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 7 :** రాజకీయ దురుద్దేశంతో నాడు తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ పబ్బం గడిపిన వారికి చెంపపెట్టుగా నిందితుడికి శుక్రవారం ఇచ్చిన కోర్టు తీర్పే సాక్షమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. శనివారం రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో గతంలో ఓ మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారానికి సంబంధం ఉందంటూ తన పేర్లు ప్రస్తావించకుండా నాపై ఆరోపణలు చేసిన వారికి చెంపపెట్టుగా సామల్ల అరవింద్ నిందితుడికి కోర్టు 20 సంవత్సరాల జైలు శిక్ష పడిందని వివరిస్తూ పత్రిక ముఖంగా వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 2021 నుండి 23 వరకు సోషల్ మీడియా వేదికగా అమాయకు మీద కేసు మోప పడ్డది అంటూ అసలు ముద్దాయి ఇంకొకరు ఉన్నారంటూ అసత్య ప్రచారాలు చేస్తూ నాపై నింద మోపడానికి ప్రయత్నించాలని వాపోయారు. బాధిత కుటుంబం తమ సమస్యను బయటపెట్టకుండా వారి కుటుంబ వీధి పాలు కాకుండా జాగ్రత్త పడ్డారని సంబంధం లేని వారు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాల మేరకు కేసు నమోదు అసలైన నిందితున్ని పట్టుకొని శిక్షించడం పరోక్షంగా తనకు ఉపకారం చేశారన్నారు. అమాయకున్ని బలి చేశారంటూ తనను ఉద్దేశించి తనపై మోపిన ఆరోపణలు కోర్టు తీర్పుతో నిందితుడికి 20 సంవత్సరాలు కఠినకారాగార శిక్ష పడడంతో తేటతెల్లమైందని తెలిపారు. 70 ఏళ్ల వయస్సులో నేను ఎలాంటి తప్పు చేయకున్న సోషల్ మీడియాలో నాపై పడ్డ అపవాదాలతో మానసిక క్షోభకు గురయ్యానని శుక్రవారం నిందితుడు అరవిందుకు కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష వేయడంతో బాధితురాలకు న్యాయం జరగడంతో పాటు నాకు కూడా న్యాయం జరిగిందన్నారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 7 :**
పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగాశనివారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమల గంగాధర్ మాట్లాడుతూ త్యాగానికి సహనానికి ప్రత్యేకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లి విరిచేలా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని ఇస్లాం విశ్వాసానికి త్యాగానికి ప్రత్యేకంగా జరుపుకునే పర్వదినం బక్రీద్ పండుగ అని, ఈ బక్రీద్ పండుగ భక్తి విశ్వాసానికి ప్రత్యేక మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సోదర భావనని అందరూ అనుసరించాలని ఆకాంక్షిస్తూ అందరిలో స్నేహభావాన్ని కలిగించాలని కోరుకుంటున్నానన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగను జరుపుకుంటారని పేదల పట్ల జాలి దయా కరుణ కలిగి ఉండటమే బక్రీద్ పండుగ పర్వదినం ఇచ్చే సందేశం అని ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా, పసుల కృష్ణప్రసాద్, ఎతిరాజం, నర్సయ్య, ఏఆర్ అక్బర్, చిట్యాల లక్ష్మీనారాయణ, సదుల వెంకటస్వామి, రహీం, షాహిద్, మొహ్మద్ షేక్, తెడ్డు విజయ్, దర్శనాల రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో ప్రజలకు అవగాహన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 7 :** 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇంటింటా చెత్తను వేరు చేయు విధానంపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, రిసోర్స్ పర్సన్స్, స్వయం సహాయ సంఘాల సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందన మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్సులు లేని వాణిజ్య నిర్మాణాలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వేను మున్సిపాలిటీ ప్రారంభించిందని, ఈ సర్వే ద్వారా నిబంధనలకు లోబడి లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూన్ 7 :** జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షు లు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అయన సతీమణి సరోజన దేవి శని వారం వివాహ వార్షికోత్సవం సందర్భం గా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ దంపతులు కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

## గండి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 07 :** మండలం బండలింగాపూర్ గ్రామంలో గల గండి హనుమాన్ ఆలయంలో రాముడి విగ్రహ 3వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ

## జగిత్యాలలో భారీ అగ్ని ప్రమాదం

**-స్మశాన వాటిక ప్రక్కన గల పాత సామానుల దుకాణంలో మంటలు**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూన్ 7 :** జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ లో కరీంనగర్ ప్రధాన రహదారి పక్కన భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఓ వృద్ధురాలు చనిపోగా ఆమె మృతదేహాన్ని స్మశాన వాటికలో దహనం చేస్తున్న క్రమంలో నిప్పు కణికలు ఎగసిపడి పక్కనే ఉన్న స్క్రాప్ దుకాణానికి మంటలు అంటుకున్నాయి. చెత్త, ప్లాస్టిక్,పాత సామాన్లు ఉండడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. అగ్నిమాపక సిబ్బంది గంటన్నరకు పైగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. పక్కనే ఇల్లు ఉండడం, ఓ పెట్రోల్ బంక్ కూడా సమీపంలోనే ఉండడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది రెండు వాహనాలతో మంటలను అదుపులోకి తేవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సుమారు 5 లక్షల పైగా నష్టం వాటిలినట్లు తెలుస్తోంది. పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## నిరాశ్రయులకు అన్న వితరణ

**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 7 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రజని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శని వారం పట్టణంలోని నిరాశ్రయులకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ చిటిమెల్లి రంజిత్ గుప్తా ఆధ్వర్యంలో అన్న వితరణ చేపట్టారు. తిరుమల గంగాధర్ మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య,నేతి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 7 :** ముస్లింల పవిత్ర పండగ బక్రీద్ పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం కోరుట్ల పట్టణంలోని ముస్లిం ప్రముఖుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్ నివాసంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో లో నివసించే పౌరులందరికీ భారత రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని ప్రజలందరూ కూడా బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని, అన్ని మతాల పట్ల సోదరభావంతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల గంగాధర్, ఎంఏ నయీమ్, ఎంబేరి నాగభూషణం, పెరుమాండ్ల సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా, ఎంబేరి సత్యనారాయణ, ముల్కప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.లక్ష రుణ సౌకర్యం

**-కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 07 :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఆర్థికంగా మరింత వెసులుబాటు కల్పించేందుకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు.తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్స్ లో మండలానికి చెందిన 416 మందికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు (ప్రొసీడింగ్స్) పత్రాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు ఆర్థికంగా చేయూతనిందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా గ్రూపు ల ద్వారా లక్ష రూపాయల మేరకు రుణం పొందేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు విడతల వారీగా ఎలాంటి జాప్యం లేకుండా చెల్లింపులు జరుగుతాయన్నారు.తొలి విడతగా ఇచ్చే లక్ష రూపాయలను రుణం పొందిన మహిళా సంఘాలకు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు అదనంగా డబ్బు ఖర్చుకాదని, ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలతో నిర్మాణాలు పూర్తి చేసు కోవచ్చుని,ఈ విషయంలో డబ్బు సరిపోదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో అపోహలను తొలగించేందుకు అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడితే ఇటుక, సిమెంట్, ఐరన్ సలాక, సుతారి, కూలీలు, ఇతర ఖర్చు వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండలంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన కొత్తపల్లి గ్రామానికి తొలుత 32 ఇళ్లు మంజూరు చేయగా, కేవలం 14మంది లబ్ధిదారులు మాత్రమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అసంతృప్తిని వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం,విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. పేదలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ముఖ్యంగా విద్యాభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపునకు పూనుకున్నదని ఆయన చెప్పారు. గత బీఆర్ఎస్ హయాంలో విద్య,వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు విద్యను అందించ లేకపోయారని,అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడటమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన రంగాలపై దృష్టి సారించిందని ఆయన చెప్పారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు గల రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తియిందని,నిర్మాణాలు సాగనున్నాయని ఆయన చెప్పారు.గత బీఆర్ఎస్ పాలనలో భూఆక్రమణలు యధేచ్ఛగా సాగాయని,కాంగ్రెస్ పాలనలో ఆక్రమణలకు అడ్డుకట్టవేశామన్నారు.ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వివిధ వర్గాల ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధి అధికారి టి. విజయ్ కుమార్, తహసీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్, ఎంపీవో వి.సురేందర్, ఎస్ఐ కదిరె ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, గోపు మల్లారెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాస రావు, కుంట రాజేందర్ రెడ్డి,ఎల్కపల్లి సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి,బుధారపు శ్రీనివాస్,ఎస్.కొండల్ రావు, పోలు రాము, రమేష్, మాచర్ల అంజయ్యగౌడ్, బుడిగె కొండయ్య గౌడ్,చింతల లక్ష్మారెడ్డి,రెడ్డిగాని రాజు, కొత్త తిరుపతిరెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, రాములు యాదవ్, జ్యోతి, పద్మ,ఆశిక్ పాషాతోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు


**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 7 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో ఇటీవల పెద్దమ్మ తల్లి కొలువు ఉత్సవాలతో పాటు ప్రతిష్టాపన ఉత్సవాలకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని కమిటీ గౌరవ అధ్యక్షుడు పిల్లి శేఖర్ ముదిరాజ్, అధ్యక్షుడు పిడుగు భీమ లింగు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పిట్టల తిరుపతి లు అన్నారు. ఈ మేరకు పెద్దమ్మ దేవా లయంలో శనివారం పెద్దమ్మ గుడి నిర్మాణానికి, ప్రతిష్టాపనకు, సహకరించిన వారందరికీ శాలువాలతో సత్కరించారు. ఇందులో ముఖ్యంగా వివిధ కులాల వారు తమకు పూర్తిస్థాయిలో సహకరించారని వారిని మర్చిపోమని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏడు రోజులపాటు విద్యుత్ శాఖ వారు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. రానున్న బుధవారం రోజున పెద్దమ్మ తల్లి వద్ద తిరుగు వారం ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని వారు



పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు పిట్టల శంకర్ మబ్బు శంకర్ పిడుగు స్వామి పిల్లి రాజు మబ్బు సదయ్య చెప్పాల సమ్మయ్య, చొప్పరి సది ఈర్ల రాయలింగు రాచకొండ శ్యామ్ ఊదరికంకయ్య, చొప్పరి సంతోష్, పిల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# సహకరించిన ప్రతి రైతుకు పేరుపేరునా ధన్యవాదాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 7 :** రవి సీజన్లో సహకరించిన ప్రతి రైతుకు పేరుపేరునా ధన్యవాదాలు అని కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడుతూ. కమాన్ పూర్ వ్యవసాయ సహకార పర్పస్ సంఘం ఆధ్వర్యంలో 2206 మంది రైతుల వరి ధాన్యం 156318.00 కొనుగోలు చేయడం జరిగిందని భాస్కరరావు పేర్కొన్నారు. ఇందులో రైతులకు 36,00,04,184 కోట్ల రూపాయలు చెల్లించడం



జరిగింది అని పేర్కొన్నారు. ఇందులో నాగారం 191 రైతులు 13,680 క్వింటాళ్ల వరి ధాన్యం 3,15,81,104 రూపాయలు గుండారం 246 రైతులు 17067.ధాన్యం 392545600 రూపాయలు సుందిళ్ల 335 రైతులు 21037 క్వింటాళ్ల ధాన్యం 4,85,71,544 రూపాయలు జూలపల్లి 254 మంది రైతులు,16358 క్వింటాళ్ల వరి ధాన్యం,37689552 రూపాయలు పన్నూరు 126 మంది రైతులు 9656 వరి ధాన్యం 2,21,71,312 రూపాయలు,చందనాపూర్ 123 మంది రైతులు 7628 క్వింటాళ్ల ధాన్యం 1,75,50,072 గొల్లపల్లి 210 రైతులు 12570 క్వింటాళ్ల వరి ధాన్యం, 2,89,23,368 సిద్దిపల్లి 139 మంది రైతులు 9994 క్వింటాళ్ల ధాన్యం 2,30,26,760 రూపాయలు, రొంపికుంట 25 రైతులకు 16439 క్వింటాళ్ల వరి ధాన్యం3,78,29,784 రూపాయలు, పెంచికల పేట 173 రైతులు 11267 క్వింటల ధాన్యం 2'59'24'656 కల్వచర్ల 127 మంది రైతులు 13780 క్వింటాళ్ల ధాన్యం, 3,17,08,992 రూపాయలు నాగెపల్లి 63 మంది రైతులు 6837 క్వింటాల ధాన్యం, 15726460 రూపాయలు రైతుల ఎకౌంట్లో ప్రభుత్వం వేయడం జరిగింది. వర్షాల వల్ల ధాన్యం తడిసిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనికి సహకరించిన రైతులకు సింగల్ విండో సిబ్బందికి భాస్కర్ రావు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాట్లను అడ్డుకున్న ముస్లిం కమిటీ

**-పనులను నిలిపివేసిన లైన్మెన్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 07 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని కబ్రాస్తాన్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాట్లను ముస్లిం కమిటీ వారు శనివారం అడ్డుకున్నారు.కబ్రాస్థాన్ లో ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం ఏమిటని ఎతు పృథ్విధర్ గౌడ్ ను చెరవాణి ద్వారా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి ఆధ్వర్యంలో ముస్లిం కమిటీ సభ్యులు ప్రశ్నించారు.అక్కడే ఉన్న లైన్మెన్ ప్రవీణ్ను విద్యుత్ సిబ్బందిని తమకు సమాచారం ఇవ్వకుండా కబ్రాస్థాన్ లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎలా ఏర్పాటు చేస్తారని నిలదీశారు.దీంతో ముస్లీమ్ కమిటీ వారికి సెస్ సిబ్బందికి మధ్య అరగంటకు పైగా వాగ్వివాధం జరిగి అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంతో ఈ విషయం తెలుసుకొని అక్కడకు ఎల్లారెడ్డిపేట ఎస్సై చేరుకొని ఇరువురి మధ్య నెలకొన్న ఉద్రి పరిస్థితులను చల్లపర్చారు.సెస్ డైరెక్టర్, సెస్ ఏఈ ఆదేశాల మేరకు అక్కడి రైతులతో ముస్లిం మైనార్టీ కమిటీ వారితో చర్చలు జరిపి అందరి ఆమోదం మేరకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాట్లను చేస్తామని లైన్మెన్ ప్రవీణ్ ప్రకటించారు.

## ఘనంగా బక్రీద్ పండగ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 07 :** ముస్లింలు అతి పవిత్రంగా భావించే బక్రీద్ పండగను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ముస్లిం లు శనివారం ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయం ఈద్గాల వద్ద నమాజ్ చేశారు.అనంతరం పరస్పరం బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ముస్లింలు ఉదయాన్నే ఈద్గాల వద్దకు వెళ్లి తమపెద్దల సమాదులకు పుష్పాలను సమర్పించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నిరుపేదలకు ఆర్థికంగా ఉన్న ముస్లింలు కుర్బానీ ద్వారా వస్తువులు, దుస్తులు, ఆహార ధాన్యాలు దానం చేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎం సి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, బి ఆర్ ఎస్, బి జె పి పార్టీ నాయకులు ముస్లింలకు బక్రీద్ పండుగ సందర్భంగా అలయ్ బలయ్ లతో పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ప్రభుత్వ బడి ముద్దు- ప్రైవేట్ బడి వద్దు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 07 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని ఎస్సీ కాలనీ మల్లాపూర్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా మన ఊరిలోని బీదపిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే అడ్మిషన్ పొంది వారి బంగారు భవితకు బాటలు వేసుకోవాలని ప్రతి ఇంటిని సందర్శించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను నమోదు చేయించి నాణ్యమైన విద్యను పొందాలని ఎస్సీ కాలనీ మల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద మేడం గారు మరియు ఉపాధ్యాయులు బోదాసు మల్లేష్ సారు గార్లు గ్రామస్తులకు వివరించడం జరిగింది.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## -భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 7 :** ముస్లీం సోదరులు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో బక్రీద్ (ఈద్-ఉల్-అధా) ఒకటి. పవిత్ర త్యాగానికి ప్రతిరూపమైన ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అల్లాహ్ దైవ ప్రసన్నం కోసం చేసిన మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహించుకునే బక్రీద్ పండుగను ముస్లీంలు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా ముస్లీం సోదరులు ఉదయాన్నే స్నానమాచరించి నూతన దుస్తులు ధరించి గుల్లకోట, శాఖాపూర్, అంబారిపేట, జగదేవ్ పేట, పాతగూడూర్ గ్రామాల్లోని ప్రార్ధన స్థలాలైన ఈద్గా ల వద్దకు పెద్దఎత్తున చేరుకుని ఈద్ నమాజ్ లో భాగంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ లు పవిత్ర ఖురాన్ గ్రంథం ను అనుసరించి త్యాగనిరతితో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవత్వం వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగ విశిష్టతని, ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో జీవనం కోనసాగించాలని బోధనలు పాఠనం చేశారు. అనంతరం పలుచోట్ల ఖుర్బానీ పేరిట పొట్టేలు,మేక పోతులను బలి ఇచ్చి మాసంను పేదలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉమ్మడి మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, మహ్మద్ సలీం, ఇమామ్, సదర్ సాహెబ్, ముస్లీం మత పెద్దలు ఫకీరోద్దిన్, రఫీ, తాజ్, అనీఫ్, అల్లీ సాబ్, నసిరుద్దీన్, అబ్దుల్లా, హాఫీజ్, రహీం, సయ్యద్ హైదర్, సాదుల్లా, ముస్తఫా, అప్సర్, నసర్, నసీర్, అసీఫ్, రషీద్, జానీ, ముబారక్, పాషా, హుస్సేన్, దస్తగిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్,జూన్ 7 :** మెట్ పల్లి ప్రెస్ క్లబ్ (టియుడబ్ల్యూజే హెచ్-143) నూతన అధ్యక్షులుగా ఇటీవలే ఎన్నికైన ఆంధ్రప్రభ ఆర్సి ఇంచార్జి లక్కం మల్లేష్ యాదవ్ ను మండలంలోని ఆత్మకూర్ యాదవ సంఘ సభ్యులు సన్మానించారు. అనంతరం శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ యాదవ కులస్తుడైన మల్లేష్ యాదవ్ మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు పిల్లల ప్రగతికి మెట్లు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 7 :** ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,కమలాపూర్ కు చెందిన ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం కమలాపూర్ లలో ఉపాధి హామీ పని జరుగుతున్న ఎస్సారెస్పీ కెనాల్ ప్రాంతానికి ఉపాధ్యాయులు వెళ్లి కూలీలతో ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లల్లో శారీరక, మానసిక, నైతిక, ఆధ్యాత్మిక, ఉద్వేగ,సామాజిక వికాసం కలుగుతుందని ప్రభుత్వ విద్య పట్ల భరోసా కల్పించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నదని, ప్రభుత్వ బడిలో చదివే పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు,దుస్తులు, మధ్యాహ్న భోజనం సౌకర్యాలను కల్పిస్తుందని%ఓ% ఉన్నత విద్యార్హతలు కలిగి, సుశిక్షితులైన ఉపాధ్యాయుల బోధన వల్లనే పిల్లల్లో సంపూర్ణ మూర్తిమత్వ వికాసం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయ బృందం మ్యాన పవన్ కుమార్,ప్రీతి, రాజేష్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో భక్తుల రద్దీ...



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 7 :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురిలో జేష్ట మాసం సందర్భంగా శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని బారులు తీరి దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంతో పాటు అన్ని అనుబంధ దేవాలయంలో గల శ్రీ స్వామివారలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు పర్యవేక్షించారు.

# జువ్వాడి పెళ్లిరోజు వేడుకలు



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 7 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జువ్వాడి నర్సింగ రావు రజని దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, నల్ల బాపురెడ్డి, అంతడుపుల నర్సయ్య, సిరిపురం రవీందర్, కోటగిరి ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రఫీ, రమేష్, లక్ష్మణ్, సాయి, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 7 :** మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ పండు గను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు సంప్రదాయ దుస్తుల్లో మసీదులను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచే మసీదుల్లో నమాజ్ నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. ప్రార్థనలు అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## -మానకొండూర్ ఈద్గాలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి ప్రత్యేక ప్రార్థన



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 07 :** ముస్లింలు జరుపుకునే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.అంతకు ముందు ఆయన ముస్లిం మత పెద్దలు, ముస్లీం సోదరులతో అలాయ్ బలాయ్ తీసుకుంటూ బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ త్యాగనిరతితోపాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవత్వాన్ని వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగ పరమార్థమని పేర్కొన్నారు. ముస్లిం సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో జరుపుకునే అతి ముఖ్య పండుగల్లో బక్రీద్ ఒకటని, ఈ బక్రీద్ పండుగ అందించే సందేశం మహోన్నతమైనదని ఆయన పేర్కొన్నారు. ఖుర్బాని అంటే సాన్నిధ్యం, సామీప్యం, సమర్పణ, త్యాగమని ఆయన చెప్పారు. దైవ సాన్నిధ్యాన్ని పొందడం, దైవానికి సమర్పించడం, దైవం కోసం త్యాగం చేయడం అనే భావన ఇందులో ఇమిడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ సర్ఫొద్దీన్, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ పాషా, ఆలిండియా వొలామ కౌన్సిల్ అధ్యక్షుడు నదీమొద్దీన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండీ ఇర్ఫాన్, ముస్లిం నాయకులు ఎండీ అజీద్, ఎండీ మహమూద్, ఎండీ అజహర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు కొత్తకొండ శంకర్, కోంద్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 7 :** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణంలోని ఈద్గాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో కలిసి ముస్లిం సోదరులు కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని పలువురు ముస్లిం ప్రముఖుల ఇళ్లలో నాయకులను కలిసి కృష్ణారావు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణానికి చెందిన ముస్లిం ప్రముఖులతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, యామ రాజయ్య,పూదరి నర్సాగౌడ్, రాజేశ్వర్ గౌడ్,సంతోష్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మహేందర్ తదితరులున్నారు.

# కొత్త గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు

**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పట జూన్ 07 :** ఎల్లారెడ్డిపేట మండలం లో కొత్తగా ఏర్పడిన బాకురుపల్లి తండా. సేవాలాల్ తండా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగు తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారంగా ఈ రెండు గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందని అధికారికంగా సోమవారం రోజున జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు అధికారి కంగా గ్రామపంచాయతీ కార్యాల యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికే ఈ రెండు గ్రామ పంచాయ తీలకు ఈజీఎస్ కింద 20 లక్షల రూపాయల చొప్పున గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు అలాగే గతంలో మంజూరు చేసిన సిసి రోడ్లను కూడా పూర్తి చేస్తామని అన్నారు ఈ రెండు గ్రామాల ప్రజలకు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కానున్న సందర్భంలో శుభాకాంక్షలు తెలుపు తున్నామని అన్నారు ఇకనుండి అన్ని గ్రామ పంచాయతీల వలే వీటికి కూడా స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులను కేటాయించడం జరుగుతుందని అన్నారు సంక్షేమ కార్యక్రమాలైనా అభివృద్ధి కార్యక్రమాలైనా ఈ గ్రామపంచాయతీల లో కూడా చేపట్టడం జరుగుతుందని అన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపాలి విప్లవకారులతో చర్చలు జరపాలి

**-ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక**



**చురకలు ప్రతినిధి, విజయవాడ, జూన్ 7 :** ఆపరేషన్ కగార్‌ను ఆపాలని అదేవిధంగా ఆదివాసుల పైన వారికి నాయకత్వం వహిస్తున్న విప్లవకారులపై సాగిస్తున్న మారణకాండను వెంటనే ఆపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక డిమాండ్ చేసింది. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆదివాసకుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సందర్భం గా చేసిన విలేకరుల సమావేశంలో టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన పోరాకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ పౌర హక్కులను కాల రాస్తున్నారని ఆయన ఆరోపించారు. చత్తీస్గడ్ ప్రాంతంలో గత జనవరి నుండి మావోయిస్టుల అణచివేత పేరుతో అనేక మంది ఆదివాసులను విప్లవకారులను కాల్చి చంపుతున్నారని ఆయన విమర్శించారు. ఒకపక్క ఆదివాసులకు నాయకత్వం ఇస్తున్న విప్లవకారులు, పౌర హక్కుల సంఘ నేతలు చర్చలకు సిద్ధమని అనేక విజ్ఞప్తులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తూ ఆదివాసుల హననానికి పాల్పడుతుందని అన్నారు. అనంతరం ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో ఉన్న ఖనిజ సంపదను దారా దత్తం చేసేందుకు ఆపరేషన్ కగార్ ను ప్రారంభించిఃదని అన్నారు.పౌర హక్కుల ను కాపాడుతామని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ఫలానా తేదిల్లో మొత్తం విప్లవకారులని హతమార్స్తామని అనడం అప్రజాస్వామ్యకమని వ్యక్తులు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదివాసులకు నాయకత్వం ఇస్తున్న విప్లవ కారులతో శాంతి చర్చలు జరిపి ఆదివాసులపై జరుగుతున్న మారణకాండను ఆపి వేయాలని అన్నారు.ఆదివాసుల హక్కుల సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు నాయకులు పోలారి,సినియర్ జర్నలిస్ట్ దాని,ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్,ఐఎపిల్ మెంబర్ పిచ్చుక శ్రీనివాస్, కే ఎన్ పి ఎస్ కృష్ణ, చైతన్య మహిళా సంఘం లక్ష్మి,ఐఎఫ్టీయు నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు

# దిక్సూచి మానేరు విద్యా సంస్థలు

**-విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించిన బండి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 7 :** ప్రస్తుత కాలంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిక్సూచి కరీంనగర్ లోని మానేరు విద్యా సంస్థలు అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో తీగలగుట్టపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన మానేరు హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ను శనివారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విలువలు, అత్యున్నతమైన అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన మానేరు విద్యాసంస్థల్లో జరుగుతున్నదని కొనియాడారు. గత 39 సంవత్సరాలుగా కరీంనగర్ లో విద్యా బోధనను కొనసాగిస్తున్న మానేరు విద్య సంస్థల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల తో విద్యనందించడం మానేరు విద్యా సంస్థలకే దక్కిందన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యారంగంలో 39 ఏళ్లుగా సేవలం దించడం అద్భుతం అని అన్నారు. కేవ లం విద్యారంగంలోనే కాకుండా వివిధ రంగాల్లో మానేరు విద్యాసంస్థలు పాలుపంచుకోవడం అభినందనీయ మన్నారు.మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యనందించడమే లక్ష్యంగా ప్రపంచ స్థాయిలో విద్యాబోధనను అందించే విధంగా హగ్స్ అండ్ హార్ట్స్ స్కూల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తరహా విద్యా విధానాన్ని ఈ పాఠశాలలో బోధించడం ఉన్నట్లు తెలిపారు. ఇటీవల వెల్లడైన జేఈఈ, ఐఐటి, ఇంటర్, ఎంసెట్ ఫలితాల్లో మానేరు విద్యాసంస్థలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అద్భుతమైన ఫలి తాలతో ఆల్ ఇండియా ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా సిబిఎస్ఈ, పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. అంతకు ముందు అతిథులను విద్యాసంస్థల్లో ఆధ్వర్యంలో ఘనంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ రమేష్, మాజీ కార్పొరేటర్లు కోలగాని శ్రీనివాస్, కాసెట్టి లావణ్య శ్రీనివాస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రిన్సిపల్‌లు,ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్ జుహ (బక్రీద్) వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 7 :** కమాన్ పూర్ మండలంలో ఈద్ ఉల్ జుహ (బక్రీద్) పండుగ వేడుకలు శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఈద్గాకు వెళ్లి బక్రీద్ యొక్క విశిష్టతను మత గురువు షోయబ్ ఆలం వివరించారు. అనంతరం బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో నమాజ్ చేశారు. అనంతరం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా బక్రీద్ శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే తమ ఇండ్లలో పొట్టేళ్లను కుర్బాని ఇచ్చి మూడు భాగాలు చేసి వాటిని ఒక భాగం సొంతం ఒక భాగం బంధుమిత్రులకు ఒక భాగం పేదలకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, ఖాలీక్, షౌకత్ ఖాన్, హబీబ్, ముఖిద్ సెట్, వహాబ్, ఇంతియాజ్, మతిన్ ఖాన్, షాకీర్, డాక్టర్ సాజిద్, దిల్షాద్, మున్వర్, లల్లు, అజార్ తదితరులు పాల్గొన్నారు. వీరికి సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, నాయకులు నల్లవెల్లి శంకర్, తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జక్కుల రవళి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## ఎస్ఐ తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 07 :** వీణవంక పోలీస్ స్టేషన్ నూతనంగా ఎస్ఐగా ఆవుల తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ , సిహెచ్ నరసింహ రాజు, అది రెడ్డి, సదానందం, రవీందర్, పెద్ది మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బాబురావు, వెంకన్న, తిరుమల్, తిరుపతి రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## మంథనిలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పువ్వు (మంథని) జూన్ 7 :** పెద్దపల్లి జిల్లా మంత్రి పట్టణంలో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ త్యాగానికి నిర్వచనం అని మంథని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం బక్రీద్ పర్వదిన సందర్భంగా మంథని మున్సిపల్ పరిధి కుచిరాజ్ పల్లి లోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకులు బక్రీద్ పర్వదిన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉందని, మంత్రి శ్రీధర్ బాబు హయంలో మైనార్టీలో అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ముస్లింలు బక్రీద్ పండుగ నిర్వహించుకోవాలని వారు తెలిపారు. మైనార్టీ నాయకులు జమీల్, అజీమ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, న్యాయవాది శశిభూషణ్ కాచే, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గోటికార్ కిషన్ జి, మండల యూత్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్

**-ప్రేమను పంచండి.. స్వార్థాన్ని వీడండి..**
**-దేశాన్ని దోపిడీ చేసింది ఆంగ్లేయులు.. దేశం కోసం ప్రాణాలర్పించింది ముస్లింలు**
**-మహమ్మద్ ప్రవక్త త్యాగాలను ఆశయాల కనుగుణంగా జీవించండి**
**-సాలెహ్ నగర్ ఈద్గాహ్‌లో ముస్లింలను ఉద్దేశించి ప్రసంగించిన ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**





**చురకలు విలేకరి,కరీంనగర్, జూన్ 07 :** లబ్బయిక్ అల్లాహుమ్మ లబ్బయిక్ లాశరీక లక లబ్బయిక్ ఇన్నల్ హంద, వల్ నీమత లకవల్ ముల్క్..లాశరీక లక్, అల్లాహు అక్బర్.. లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హంద్ నినాదాలతో వీధులు, మజీదు లు, ఈద్గాలు మారుమోగాయి. ఈదు ఉల్ అజ్హ వేడుక సందర్భంగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శనివారం బక్రీద్ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు.ఉదయం నుంచే ముస్లీం సోదరులతో ప్రార్థన స్థలాలన్నీ కిటకిటలాడాయి.సామూహిక ప్రార్థనలు అనంతరం మత గురువులు అందించే ధర్మ సందేశాలను విన్నారు. కరీంనగర్ లోని రేకుర్తి సాలెహ్ నగర్, చింతకుంట వద్ద ముస్లీం సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రార్థనలో పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలన్నీ వర్క్ షాపు మైదానంలో పార్కింగ్ ఏర్పాటుచేశారు. ఎస్సారార్ కళా శాల నుంచి ఈద్గా వరకు వాహనాలను అనుమతిం చకుండా పర్యవేక్షించారు.బైపాస్ రోడ్డులో అహ్మద్ ఈద్గా, నగరంలోని వన్ టౌన్ పురాతన ఈద్గాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర పాలక సంస్థ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు ముస్లిం సమాజం పక్షాన ముఫ్తి ఘియాస్ కృతజ్ఞతలు తెలిపారు. సాలెహ్ నగర్ ఈద్గా వద్ద సదర్ ఖాజీ మన?బత్ షా ఖాన్ నమాజ్ చేయించగా, మత పెద్ద ఈద్గా ఖతీబ్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ సందేశాన్ని అందించారు.ఈదుల్ అజ్హ పర్వ దినాన్ని ముస్లీం సోదరులు ఘనంగా జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో పండుగ ఈద్ నమాజు ఆచరించారు.కొందరు ముస్లీంసోదరులు తమ సమీప ముస్లి మేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వా నించి సేమియా,పాయసం వడ్డించి వారితో ఆనందం పంచుకున్నారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హజరత్ ఇబ్రహీం అలైహివ సలాం, హజరత్ ఇస్మాయిల్ అలైహి సలాంలా త్యాగ నిరతికి గొప్ప చిహ్నమే ఈ బక్రీద్ పండుగని చెప్పారు. అల్లాహ్ ప్రియ ప్రవక్తలైన వీరు త్యాగం చేసి, ఐదువేల సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ వారి త్యాగస్మృతికి గుర్తుగా బక్రీద్ పండుగను నిర్వహించుకోవడం నేటికీ ఆనవాయితీగా వస్తుందన్నారు. భయ పెట్టిస్తే భయపడడానికి ముస్లింలు పిరికి వాళ్ళు కాదని, దేశంలో రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను చట్టానికి లోబడి ఉండి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని కరుడుగట్టిన అతివాద సంస్థలు బక్రీద్ నెల రాగానే ఆకాశము ఊడి పడ్డట్టు అనవసరమైన రాద్ధాంతాన్ని చేస్తున్నాయని విమర్శించారు. ముస్లింల రక్తంలో భయం లేదన్నారు. భారతదేశం ఏఒక్కరి సొత్తు కాదని, ఇది ప్రజాస్వామ్యయుత దేశమని,ఇక్కడ అన్ని కులాలు,మతాలు విభిన్న సంస్కృతుల మేలవింపు ఉందని భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్య మని, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశ సంస్కృతి ఉందని గుర్తు చేశారు.హజ్రత్ ఇబ్రహీం అలైహి సలాం,ఇస్మాయిల్ సలాంలా త్యాగాలను స్మరించుకోవాలని మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లం ఆశయాలకు అనుగుణంగా ప్రతి ముస్లిం జీవించాలని కోరారు. దేశాన్ని సుమారు 900 సంవత్సరాలకు పైచిలుకు ముస్లిం రాజులు పరిపాలించినప్పటికీ ఇక్కడి భూమిని వనరులను ఇక్కడి ఆస్తులను ఎక్కడికో ఎత్తుకెళ్లలేదని ఎవరు దోపిడీ చేయలేదని వాళ్లంతా ఇక్కడే పాలించబడి ఈ భూమిపైనే మరణించారని గుర్తు చేశారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలను టార్గెట్ చేస్తూ అణగదొక్కాలని కుట్రలను కుతంత్రాలను సమర్థవంతంగా ముస్లింలందరూ ఏకతాటిపైకి వచ్చి ఎదుర్కోవాలన్నారు. దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించిన ఆంగ్లేయులు దేశాన్ని దోపిడీ చేశారని ఈ దేశం కోసం ఆంగ్లేయులతో అలుపెరగని పోరాటం చేసి ముస్లింలు ప్రాణ త్యాగం చేశారని చెప్పారు. దోపిడీ చేసిన ఆంగ్లేయుల గురించి ఎవరు మాట్లాడారని దేశం గర్వించదగ్గ పనులు చేసిన ముస్లింలను మాత్రం ఆడిపోసుకోవడం అలవాటైపోయింది అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎంతోమంది నియంత పాలకులను ఇస్లాం ధర్మాన్ని పాటించే ముస్లింలు భరించారని, కొన్ని సందరర్భాలలో తమ అస్తిత్వాన్ని నిలుపుకునేందుకు ఇస్లాం ప్రియ ప్రవక్తలు అలుపెరుగని పోరాటాలు చేశారని, తద్వారా ఇస్లాం గెలిచి నిలిచిందన్నారు. ఒక వర్గపు జీవన సంస్కృతి విధానాలను ఇతర ధర్మాలపై రుద్దుతామంటే కుదరదని, కొందరు ఇతరులను కవ్వించడానికి అప్పుడప్పుడు మన సహనానికి పరీక్ష పెడుతుంటారని కాసేపు సహనంతో పరీక్షను ఎదురుకోక తప్పదని, సహనం ఓపిక నశించిన తర్వాత జవాబు ఖచ్చితంగా దానికి అదే దొరుకుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అందరికీ జీవించే హక్కు వారి ధర్మాల కనుగుణంగా ఉంటుందన్నారు. పోరాటాలు చేయడం ప్రాణాలను అర్పించడం చరిత్రలో ముస్లింలకు కొత్తేమీ కాదని ఇది ప్రవక్తల కాలం నుండి అనాదిగా వస్తున్నదే అని చెప్పారు ముస్లింలు ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఆందోళన చెంద వద్దని అసలే భయపడవద్దని మనతో ఎవరూ లేకున్నా మన దైవం అల్లా మనతో ఎప్పటికీ ఉంటాడని నమ్మకాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇతరులు భయపెట్టిస్తే భయంతో బ్రతకడము ముస్లింల రక్తంలోనే ఉండదన్నారు. ప్రళయ దినం వరకు ఎన్నో విషమ పరీక్షలు ముస్లింలపై వస్తాయని వాటిని ఎదుర్కొని నిలిచినప్పుడే, అల్లాహ్ దృష్టిలో, ముస్లింల జీవితానికి సార్ధకత ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.









# త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్



**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 7 :** బక్రీద్ పండుగ త్యాగానికి, సహనానికి ప్రతీక అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణ కేంద్రంలో ఈద్గా వద్ద శనివారం ఈద్ ఉల్ అధా (?బక్రీద్ ) పర్వదినం సందర్భంగా మైనార్టీ సోదరులు నిర్వహించిన ప్రార్థనల్లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందనీ శాంతి,కరుణ, సహనం, సామరస్యం,ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**-రామగుండం జిఎం లలిత్ కుమార్**
**-సింగరేణి ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల పంపిణీ**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 7 :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని రామగుండం ఏరియా సింగరేణి జిఎం డి లలిత్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకల సందర్భంగా శనివారం జిఎం కార్యాలయం, సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు జనపనార జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ ఆదేశాల మేరకు పర్యావరణ దినోత్సవ వేడుకలను కంపెని వ్యాప్తంగా ఘనంగా నిర్వహించటం జరుగుతోందని జిఎం చెప్పారు. పర్యావరణాన్ని కాపాడే విషయంలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ప్రస్తుత పరిస్థితిలో భూతాపం విపరీతముగా పెరిగిపోతున్నదని దీని నివారణకు అధిక మొత్తంలో మొక్కలను నాటలని పేర్కొన్నారు. అదే విధంగా మనం పీల్చే గాలి త్రాగే నీరు మరియు పంచ భూతాలను మనం ఏ విధంగా కలుషితం చేస్తున్నామో ఒక్క సారి ఆలోచించుకొని వాటిని మనం కలుషితం కాకుండా నివారించి పర్యావరణాన్ని, ప్రకృతిని మనం కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు గుడ్డ సంచులు వాడాలని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలని కోరారు. ప్లాస్టిక్ సంచుల వలన మానవులకే కాకుండా ప్రాణులకు కూడా ప్రమాదం జరుగుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించి తమ వంతు కృషి చేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ కూడా నిత్యవసర వస్తువుల కొనుగోలుకు తమ వెంట జ్యూట్ బ్యాగ్ లను తీసుకొనివెళ్లాలని దీని ద్వారా ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలొ ఆర్.జి 1 ఎస్.ఓటు జీయం గోపాల్ సింగ్ , ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సిఎంఓఏఐ ప్రతినిది శ్రావణ్ కుమార్, ఏఐటియుసి ప్రతినిది రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు, కర్ణ, ధన లక్ష్మి బాయి, లక్ష్మి రాజం, బీమా, సీనియర్ పిఓ హనుమంత రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.